క్లుప్తంగా

టీపీసీసీ అధికార ప్రతినిధిగా అన్నెపర్తి జ్ఞానసుందర్



సూర్యాపేట/మద్దిరాల : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మద్దిరాల మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన అన్నెపర్తి జ్ఞానసుందర్ టీపీసీసీ అధికార ప్రతినిధిగా బుధవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా జ్ఞానసుందర్ మాట్లాడుతూ.. తనను నియమించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి, అధిష్టానం పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. జ్ఞానసుందర్ ఎంపిక పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఆత్మకూర్ (ఎస్) : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మర్ల స్వర్ణలత అధ్యక్షతన గురువారం ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మల్సూర్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

నూతనకల్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఇందిరా తెలిపారు. బుధవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

ప్రగతి నివేదన సభను అడ్డుకుంటాం



మాట్లాడుతున్న కడియం రామచంద్రయ్య

మద్దిరాల : నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి జరిగిందని ప్రగతి నివేదన సభ పెడుతున్నారని, ఈ బహిరంగ సభను బీజేపీ ఆధ్వర్యంలో అడ్డుకొని తీరుతామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుడిని సీఎం చేస్తానని చేయనందుకా, నిరుద్యోగ భృతి ఇవ్వనందుకా, దళితులకు మూడెకరాల భూమిని ఇవ్వనందుకా, డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ఇవ్వనందుకా, దళితులపై దాడి చేస్తునందుకా అని ప్రశ్నించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు భూతం సాగర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జలగం అచ్చయ్యగౌడ్, వెంకన్న, రవి, సోమయ్య, కిరణ్‌కుమార్, విక్రమాచారి, తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభం



గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

అర్వపల్లి : మండల కేంద్రంలో సుమారు రూ.10లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రారంభించారు. నూతనంగా ఏర్పడిన ఈ గ్రామపంచాయతీలో నియోజకవర్గంలో మొట్టమొదటగా ఇక్కడ భవన నిర్మాణం జరిగింది. కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షుడు సోమేష్‌గౌడ్, సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి మాగి నాగయ్య, వార్డుసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న గుడిపాటి సైదులు

తుంగతుర్తి : తిరుమలగిరి మండల కేంద్రంలో ఈనెల 26న నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు కోరారు. బుధవారం మండల పరిధిలోని వెలుగుపల్లిలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు మంత్రి కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో సర్పంచ్ మామిడి వెంకన్న, ఎంపీటీసీ మట్టపల్లి కవిత, ఉపసర్పంచ్ పరమేష్, బీఆర్ఎస్ నాయకులు రాములు, యాకూబ్, వీరయ్య, ముత్తయ్య, మల్లయ్య, యాదగిరిరెడ్డి, సోమేష్, రత్నాకర్, సతీష్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



అర్వపల్లి : అర్చకులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ పక్కన జెడ్పీ చైర్‌పర్సన్ దీపిక

అర్వపల్లి : ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో నియోజకవర్గ స్థాయి ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగంధర్‌రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్‌లకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడారు. అన్ని మతాలకు సీఎం కేసీఆర్ సమప్రాధాన్యం కల్పిస్తున్నారని అన్నారు. ధూప దీప నైవేద్యంలో భాగంగా ప్రభుత్వం దేవాలయ నిర్వహణ, అర్చకులకు వేతనాలను పెంచినట్లు తెలిపారు. అర్చకుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని 9మండలాల అర్చకులకు ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో దుస్తులు, ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ఆలయంలో హోమాలు, యాగం, ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ ఎస్.కిరణకుమార్, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ రజాక్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు కొమ్మినేని స్రవంతిసతీష్, సురేందర్‌నాయక్, ఈఓ వై.శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, దేవాలయ చైర్మన్ చిల్లంచెర్ల విద్యాసాగర్, సర్పంచ్ బి.సునీతారామలింగయ్య, ఎంపీటీసీ కె.పద్మశ్రీనివాస్, దేవాలయ ప్రధాన అర్చకుడు రాంబాబుఅయ్యంగార్, నియోజకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, అర్చకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుంచమర్తిలో అర్చకులకు, ఇమామ్‌లకు సన్మానం

మండలంలోని కుంచమర్తి గ్రామంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం అర్చకులు, ఇమామ్‌లను ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు సన్మానించారు. కార్యక్రమంలో అర్చకుడు మోత్కూరి రాజుశర్మ, ఇమామ్‌లు గౌసుద్దీన్, జానిపాష, కార్యదర్శి ఏ.రవీందర్‌రెడ్డి, వీఓఏ మన్నె సుజాత, వార్డుసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాపూర్ణాహుతి



భానుపురి (సూర్యాపేట) : మహాపూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం రాత్రి శ్రీ సుదర్శన హోమం కార్యక్రమాన్ని నిర్వహించి మహా పూర్ణాహుతి నిర్వహించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, కార్యాలయ సిబ్బంది శ్రీనివాసాచార్యులు, శరత్‌చంద్ర, వెంకన్న, వికాస తరంగిణి ఆండాళ్ గోష్టి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మండల పరిధిలోని దురాజ్‌పల్లి శ్రీ లింగమంతుల స్వామి (పెద్దగట్టు) ఆలయ చైర్మన్ కోడి సైదులుయాదవ్ అన్నారు. బుధవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో యక్షగానం నిర్వహించి, అనంతరం కళాకారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చింతకాల జానయ్య, మట్టపల్లి శ్రీనివాస్‌యాదవ్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

జలాల్‌పురంలో ఆధ్యాత్మిక దినోత్సవం

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని జలాల్‌పురంలో గల మల్లిఖార్జున స్వామి ఆలయంలో సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం అర్చకులను, ఆలయ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ఎం.సత్యనారాయణ, సభ్యులు దూవయ్య, శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్, నాగేశ్వరరావు, రమేష్, శ్రీనివాస్ మధుకర్, రాజు, నాయకులు పాల్గొన్నారు.



చివ్వెంల : యక్షగాన కళాకారులను సన్మానిస్తున్న పెద్దగట్టు ఆలయ కమిటీ సభ్యులు



అర్వపల్లి : హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ దంపతులు, జెడ్పీ చైర్‌పర్సన్ దీపిక



తిరుమలగిరి : జలాల్‌పురంలో పాలాభిషేకం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ప్రభుత్వ ఉద్యోగాలను సత్వరమే భర్తీ చేయాలి



కలెక్టరేట్ ఏఓ శ్రీదేవికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను సత్వరమే భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమైఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిలకరాజు శ్రీను, కొండల్ కోరారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీళ్ల నిధులు నియామకాలు కోసం పోరాడి కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పోటీ పరీక్షలను పకడ్బందీగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ఘోరంగా విఫలమయ్యిందన్నారు. దీని కారణంగా నష్టపోయిన నిరుద్యోగ యువతకు ప్రభుత్వమే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు బూర సైదులు, జిల్లా నాయకులు అనంతుల రాము, ఎస్.కె నాగుల్, మీరా, మాధవరపు రమేష్, మీసాల ముక్కంటి, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ



బస్‌పాస్‌లు అందజేస్తున్న ఎస్‌ఏ.రజాక్

మద్దిరాల : మండల కేంద్రానికి చెందిన 26మంది దివ్యాంగులకు రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ బుధవారం ఉచితంగా బస్‌పాస్‌లను అందజేశారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇంతియాజ్ ఖాతూన్, శేరి సోమిరెడ్డి, రాంపాక వెంకన్న, శేరి లక్ష్మమ్మ, లక్ష్మమ్మ, ఆగయ్య, సాయి, రామ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం : మండల పరిధిలోని పసునూర్ గ్రామానికి చెందిన పత్తేపురం పూలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో వైఎస్సార్ టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఏపూరి సోమన్న బుధవారం మృతురాలి దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు చంద్రశేఖర్, పరమేష్ పాల్గొన్నారు.

నాగమ్మ కుటుంబానికి..

మండల కేంద్రానికి చెందిన కన్నెబోయిన నాగమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో గ్రామానికి చెందిన కన్నెబోయిన సోదరులు బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా గ్రామ సర్పంచ్ కుంభం కర్ణాకర్ మృతురాలు కన్నెబోయిన నాగమ్మ కుటుంబానికి 50కేజీల బియ్యం అందజేశారు. అంజయ్య, వీరయ్య, కుమార్ ఉన్నారు.

మొక్కలు సిద్ధం చేయాలి

చిలుకూరు : తొమ్మిదవ విడత హరితహారానికి మొక్కలను సిద్ధం చేయాలని డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ హన్సారీ సూచించారు. బుధవారం మండలంలోని దూదియాతండా, సీతారాంపురం గ్రామాల్లోని గ్రామ నర్సరీలను ఆయన పరిశీలించి మాట్లాడారు. నర్సరీలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎండిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటాలని చెప్పారు. కార్యక్రమంలో టీఏ స్రవంతి, గ్రామ కార్యదర్శులు నవీన్, అవినాష్, ఫీల్డ్ అసిస్టెంట్లు భాగ్యలక్ష్మి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా నాగు

కోదాడఅర్బన్ : జిల్లా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా కోదాడలోని కేఆర్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నాగు ఎంపికయ్యారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సూర్యాపేటలో జరిగిన విద్యా దినోత్సవంలో మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా నాగు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నాగును మంత్రి సత్కరించారు.

ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివి



సూర్యాపేటలోని క్యాంపు కార్యాలయంలో నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి తదితరులు

తుంగతుర్తి : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు మరువలేనివని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. జయశంకర్‌సార్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. అలాగే మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్‌సార్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, చెరుకు పరమేష్, గుండగాని దుర్గయ్య, పులుసు వెంకటనారాయణ, రవికుమార్, సంతోష్, వెంకటేష్, విశ్వకర్మ సంఘం నాయకులు కటకం వెంకటేశ్వర్లు, సూరయ్య, సోమయ్యచారి, సైదులు, భిక్షం, నరేష్, రమేష్, సుధాకర్, వెంకన్న, యాకన్న, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అల్తాఫ్, సిబ్బంది చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని సూర్యాపేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జయశంకర్ చూపిన మార్గంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఉద్యమాన్ని నడిపారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొప్పుల కరుణాకర్‌రెడ్డి, సుంకరి రమేష్, చింతలపాటి భరత్, బత్తుల జానీ, కార్యదర్శి కేవీ సీతారామశాస్త్రి, శ్యాంసుందర్, రంగారావు, లింగయ్య, రమా కిరణ్‌గౌడ్, రఫీ ఉన్నారు.

విశ్వకర్మమాతృ సంఘం ఆధ్వర్యంలో..

పట్టణంలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృసంఘం ఆధ్వర్యంలో జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పోతుగంటి వీరాచారి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పర్వతం శ్రీనివాసచారి, సత్యనారాయణ, మునిగడప వెంకటాచారి, నరసింహచారి పాల్గొన్నారు.



తిరుమలగిరిలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న చైర్‌పర్సన్ స్రవంతి



భానుపురి : జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నిమ్మల శ్రీనివాస్‌గౌడ్

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలి



తుంగతుర్తి : పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ సృజన

తుంగతుర్తి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలని ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం యాకయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేజీబీవీలో పాఠ్యపుస్తకాల పంపిణీ

అర్వపల్లి : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికలకు బుధవారం ప్రత్యేకాధికారిణి నాగరాణి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ పాఠ్యపుస్తకాలు, యూనిఫాంను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఆర్‌టీలు విజయశ్రీ,, స్వప్నమేరీ, అరుణ, ఇందిరాజ్యోతి, భవానీ, విజయ, రేణుక తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి : పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎస్ఓ నాగరాణి

అందుబాటులో సబ్సిడీపై వరి విత్తనాలు

అర్వపల్లి : వానాకాలం సీజన్‌లో వరిసాగు చేసేందుకు అవసరమైన వరి విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు తిమ్మాపురం పీఏసీఎస్ చైర్మన్ మారిపెద్ది మంగమ్మ, సీఈఓ ఊర సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిమ్మాపురం పీఏసీఎస్‌కు 200బస్తాల ఎంటీయూ 1010 వంగడం విత్తనాలు, బీపీటీ 50బస్తాలు వచ్చాయని, కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు తీసుకొని రావాలని కోరారు.

యోగాతో ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం

- డీఎంహెచ్ఓ కోటాచలం



తుంగతుర్తి : యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

సూర్యాపేట రూరల్ : శారీరక శ్రమ ప్రాధాన్యత తగ్గిన తరుణంలో ప్రతిఒక్కరూ యోగాను రోజువారీ జీవితంలో భాగంగా చేసుకుంటే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మాట్లాడారు. ఆరోగ్య సమాజంతోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యోగా గురువు రాధిక విద్యార్థులతో యోగాసనాలు, సూర్య నమస్కారాలు సాధన చేయించారు. విద్యార్థులకు యోగా ఫర్ హెల్త్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సునీల, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ రమ్య, కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

చివ్వెంల(సూర్యాపేట) : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ అన్నారు. బుధవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యోగా వల్ల ప్రస్తుత యాంత్రిక జీవన విధానంలో సంతోషంగా ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి కె.కుశ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి, జూనియర్ సివిల్ జడ్జి కామిశెట్టి సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె. ప్రశాంతి, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు గొండ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి పోలేబోయిన నర్సయ్య యాదవ్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం నిర్వాహకుడు చాడ పాపిరెడ్డి ఆధ్వర్యంలో యోగా అవగాహన తరగతులు నిర్వహించారు. అలాగే పట్టణంలోని 16వ వార్డు శ్రీరాంనగర్‌లో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక యోగా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యోగా గురువు గట్ల సోమయ్య మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సలిగంటి సరిత వీరేందర్, దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగవెల్లి ప్రభాకర్, గజ్జల వెంకటరెడ్డి, చల్లమల్ల నరసింహ, తోనకునూరి సంతోష్‌కుమార్, కీసర అంజన్‌రెడ్డి, సంద్యాల వినోద్, సుదర్శన్, వెంకన్న, సైదులు, దశరథ పాల్గొన్నారు.

యోగా.. ఆరోగ్యానికి మేలు

సూర్యాపేటటౌన్ : ప్రతిరోజు యోగా చేయడంతో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని యోగా గురువు నాగేశ్వర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో బుధవారం యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీదేవి, బాలకేంద్రం సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి, వెన్న కవితరెడ్డి, సిబ్బంది ఎల్లయ్య, ఉమా సత్యనారాయణసింగ్, అనిల్, సునీత పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయురాలు వసంత ఆధ్వర్యంలో విద్యార్థులు యోగా సాధన చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఉపాధ్యాయుడు నల్లా శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

తిరుమలగిరి : మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో హన్మంతు, వెంకటేశ్వర్లు, యాదగిరి, దీన్‌దయాళ్, సంతోష్ నాయక్, భిక్షమాచారి, అశోక్ పాల్గొన్నారు.

నూతనకల్ : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఎంఈఓ రాములునాయక్ అన్నారు. బుధవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు

నాగారం : యోగాతో ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని ప్రిన్సిపాల్ కుంట రమేష్ అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల పరిధిలోని పసునూర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులతో యోగా నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పీడీ రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : యోగాతో మానకోల్లాసం కలుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ శ్యామలత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్వీఆర్వీ పాఠశాలలో యోగా కార్యక్రమాలను నిర్వహించి మాట్లాడారు. ఆయా పాఠశాలల్లో యోగా డేను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో ..



సూర్యాపేట రూరల్ : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం



నాగారం : పసునూర్ మోడల్‌స్కూల్‌లో విద్యార్థులు



భానుపురి (సూర్యాపేట) : 16వ వార్డులో..



పెన్‌పహాడ్ : సింగారెడ్డిపాలెం పాఠశాలలో విద్యార్థులు



నూతనకల్ : అంగన్‌వాడీ కేంద్రంలో యోగాసనాలు వేస్తున్న మహిళలు, చిన్నారులు



సూర్యాపేటటౌన్ : యోగా చేస్తున్న అధికారులు